క్లుప్తంగా

ఆరోగ్యంపై అవగాహన



అయిజ: పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బృందం గురువారం సందర్శించారు. విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం మల్లేష్‌కు విద్యార్థులకు సరిపడ మందులను అందజేశారు. అనంతరం హెల్త్ కౌన్సెలర్ రామాంజనేయులు మాట్లాడారు. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని ఏదైనా సమస్య ఉంటే తల్లిదండ్రులకు, సంరక్షకులకు తెలపాలని సూచించారు. పలు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ ఏఎన్‌ఎం వరలక్ష్మి, ఆశలు ఉషారాణి, సుజాత, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

కులవృత్తుల రుణాల దరఖాస్తుల పరిశీలన



అయిజ: ఇటీవల కులవృత్తుల రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల వివరాలను మున్సిపల్ సిబ్బంది సేకరించారు. గురువారం పట్టణంలోని 10వ వార్డులో దరఖాస్తుదారుల ఇంటికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది లక్ష్మణ్, నాగరాజు, వీరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హరితహారానికి సిద్ధం కావాలి

ఉండవెల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో హరితహారం కార్యక్రమంలో భాగంగా రోడ్లకు ఇరువైపులా మొక్కలను నాటించాలని పంచాయతీ కార్యదర్శులకు, టీఏలకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎంపీడీఓ ఆంజనేయ రెడ్డి సూచించారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం అయ్యారు. బీసీ రుణాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసిన వారిని గుర్తించి వారి వివరాలను సేకరించాలన్నారు. ఎండిన మొక్కలను తొలగించి వాటి స్థానంలో కొత్త మొక్కలను నాటించాలని, ఇంకుడు గుంతలను నిర్మించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ టాపర్‌కు ఆర్థిక సాయం




అలంపూర్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టాపర్‌గా నిలిచిన విద్యార్థి శివ ప్రసాద్‌కు గురువారం రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 8.8 జీపీఏ సాధించినట్లు తెలిపారు. గోర్తి ఈశ్వర ట్రస్టు చైర్మన్ పవన్ కుమార్, ఉషాబాలు విద్యార్థికి ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు కల్పలత, శ్రీదేవి, సుహాసిని, సునీత, ఈదన్న, ట్రస్టు సభ్యులు శ్రీనాథ్‌రెడ్డి ఉన్నారు.

రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటాలి



మానవపాడు: ప్రతి గ్రామంలో హరితహారంలో భాగంగా రోడ్లకు ఇరువైపులా మొక్కలను నాటాలని ఎంపీడీఓ రమణారావు పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లకు ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలోని కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాలలోని మురుగు కాలవలు శుభ్రంగా ఉంచాలని సూచించారు. గ్రామాలలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రివ్యూ సమావేశం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

బాలుడిని బడిలో చేర్పించిన ముస్కాన్ టీం



గట్టు: బడిమానేసిన బాలుడిని ముస్కాన్ టీం సభ్యులు గుర్తించి గురువారం బడిలో చేర్పించారు. ముస్కాన్ టీం ఎస్‌ఐ కేశవరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గట్టుకు చెందిన బాలుడు తిమ్మప్ప 6వ తరగతి వరకు చదువుకుని బడి మానేశాడు. మండల కేంద్రంలోని ఎలక్ట్రికల్ దుకాణంలో బాలకార్మికుడిగా పని చేస్తుండగా ముస్కాన్ టీం సభ్యులు గుర్తించి, బాలుడిని ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్ ఓబులేష్ సమక్షంలో బడిలో చేర్పించారు.

పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె



ధరూరులో మాట్లాడుతున్న జెమ్మిచేడు కార్తిక్



మల్దకల్ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట..



ఉండవెల్లిలో..



ఇటిక్యాల ఎంపీడీఓ కార్యాలయం ఎదుట..



శాంతినగర్‌లో..

ధరూరు: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం గేటు ఎదుట గురువారం పంచాయతీ కార్మికులు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ప్రగతి శీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెమ్మిచేడు కార్తిక్ మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధన కోసం పంచాయతీ కార్మికులు సమ్మె బాట పట్టారన్నారు. కార్మికులను రెగ్యులర్ చేయడంతో పాటు ప్రమాదాల్లో మరణించిన కుటుంబాలకు రూ.10 లక్షల నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కార్మికుల సమస్యను పరిష్కరించే వరకు సమ్మె చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

మల్దకల్: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు గురువారం నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు గంగన్న, సవారిలు కార్మికులకు మద్దతు ప్రకటించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీఓ కృష్ణయ్యకు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శాంతినగర్: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు గురువారం సమ్మె బాట పట్టారు. కార్మికులకు ప్రజాసంఘాలు, బీఎస్పీ నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికుల మండల అధ్యక్షుడు మధు, శాంతిరాజు, బీఎస్పీ మండల అధ్యక్షుడు లక్ష్మన్న, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఉండవెల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు బీఎస్పీ నాయకులు మద్దతు తెలిపారు. అనంతరం ఎంపీడీఓ ఆంజనేయ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. బీఎస్పీ నాయకులు ప్రభుదాసు, వెంకటేశ్వర్లు, కార్మికులు పాల్గొన్నారు.

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట గురువారం పంచాయతీ కార్మికుల సమ్మె చేపట్టారు. బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కేశవరావు, జిల్లా ఇన్‌చార్జ్ ఎంజీ కృష్ణ హాజరై సమ్మెకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో కార్మికులు, బీఎస్పీ నాయకులు, తదితరులు ఉన్నారు.

జీఓ నం.46తో అన్యాయం

గద్వాల అర్బన్: పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల్లో జీఓ నం.46తో దక్షిణ తెలంగాణ జిల్లాలకు చెందిన అభ్యర్థులు నష్టపోతారని వెంటనే ఈ జీఓను రద్దు చేయాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్ అన్నారు. గురువారం ఆ సమితి కార్యాలయంలో జిల్లా చైర్మన్‌ను జిల్లా పోలీస్ అభ్యర్థులు కలిసి జీఓ నం.46తో కలిగే నష్టాలను వివరించి వినతిపత్రం అందజేశారు. అనంతరం రంజిత్‌కుమార్ మాట్లాడుతూ మెయిన్స్, ఇంటర్వ్యూ, ఈవెంట్ పూర్తి చేసుకొని సర్టిఫికెట్ల పరిశీలన తర్వాత జిల్లాలకు ఉద్యోగాల పర్సెంటేజ్ ప్రకటించడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి పోలీస్ అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో కన్వీనర్ బుచ్చిబాబు, అభ్యర్థులు సురేందర్, శేఖర్, నవీన్, గణేష్, రవి, రామకృష్ణ, సందీప్ తదితరులు ఉన్నారు.

ముందస్తు అరెస్టు

గద్వాల క్రైం: జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు గురుకుల విద్యార్థిని సంధ్యారాణి మృతిపై గురువారం ధర్నాలు, ర్యాలీలు నిర్వహిస్తారని సమాచారంతో పోలీసులు ఆసంఘాల నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. పట్టణ పోలీసు స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో మన్యం, మనోహర్, రాజుకుమార్, రాజు, దానయ్య తదితరులు ఉన్నారు.

అలంపూర్‌లో అభివృద్ధి పనులు



మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ మనోరమ

● మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ

అలంపూర్: మున్సిపాలిటీలో ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టి అభివృద్ధి చేసుకుందామని మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అదేశాల మేరకు 2009 వరద బాధితుల కోసం సేకరించిన 43 ఎకరాల స్థలాన్ని సిద్ధం చేయాలని తీర్మానించారు. ఇటీవల జిల్లా పర్యటనలో భాగంగా సీఎం కేసీఆర్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 25 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, కమిషనర్ నిత్యానంద్, ఏఈ మేఘనాథ్ గౌడ్, మిషన్ భగీరథ ఇంజనీయర్ రాజశేఖర్, విద్యుత్ ఏఈ శరత్, రాజకౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు ఉన్నారు.

ఆరోగ్యకేంద్రంలో రికార్డుల పరిశీలన



రికార్డులను పరిశీలిస్తున్న డాక్టర్ అబ్దుల్ వాసే

మానవపాడు: రోగులకు ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండాలని డబ్ల్యూహెచ్‌ఓ కార్డియో వెస్కులర్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అబ్దుల్ వాసే అన్నారు. గురువారం మండలంలోని అమరవాయి, మానవపాడు ఆరోగ్యకేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రికార్డులను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలన్నారు. ఎన్‌సీడీ కార్నర్, బీపీ, షుగర్ రికార్డులను తనిఖీ చేశారు. ఆరోగ్యకేంద్రాలలో వసతులు ఏ విధంగా ఉన్నాయని ఆరా తీశారు. కార్యక్రమంలో రిజ్వాన తాన్వీర్, ప్రోగామ్ ఆఫీసర్ రాజు, ఎన్‌సీడీ జిల్లా కోఆర్డినేటర్ శ్యాంసుందర్, మక్సూద్, రమేష్ సత్యానారాయణ, చంద్రన్న, సంధ్యారాణి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల పంపిణీకి స్థల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

గద్వాల: ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించి, వారందరికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. అందులో భాగంగా పట్టణ శివారులో ఉన్న పిలిగుండ్ల కాలనీ 886 సర్వే నంబర్‌లో 10.32 ఎకరాల ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు గుర్తించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ వల్లూర్ క్రాంతి, అడిషనల్ కలెక్టర్ అపూర్వ్ చౌహాన్, ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డిలు రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఇళ్ల పట్టాల పంపిణీకి పిలగుండ్ల కాలనీ స్థలం అనువుగా ఉందని భావించారు. త్వరలోనే ఇక్కడ పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

కాంగ్రెస్‌ను బలోపేతం చేద్దాం



మాట్లాడుతున్న షేక్షావలి ఆచారి

అయిజ: కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దామని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని పర్దిపురంలో పట్టణ అధ్యక్షుడు మధుకుమార్ ఆధ్వర్యంలో వార్డ్, బూత్‌లెవల్, మహిళా కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా షేక్షావలి ఆచారి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు పేదల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని విమర్శించారు. కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గిత్తల దేవరాజు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మద్దిలేటి, జిల్లా అధికార ప్రతినిధి మైనర్‌బాబు, జనరల్ సెక్రటరీలు సాంబశివుడు పాల్గొన్నారు.

అయిజ: పట్టణంలోని 11వ వార్డులో గురువారం రాత్రి కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రసిడెంట్ మధుకుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి వార్డ్, బూత్ లెవల్, మహిళా కమిటీలను నియమించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త నడుం బిగించాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ప్రెసిడెంట్ మద్దిలేటి, జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివుడు, జిల్లా కార్యదర్శి హనుమాన్, జిల్లా సేవాదళ్ అధ్యక్షురాలు సులోచనమ్మ పాల్గొన్నారు.

సంకల్ప యాత్రను విజయవంతం చేయండి



పోస్టర్లు విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

శాంతినగర్: పాత పెన్షన్ విధానం సాధించిందుకు రాష్ట్ర సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 16 నుంచి ప్రారంభించే యాత్రను జయప్రదం చేయాలని టీఎస్ సీపీఎస్ ఈయూ జిల్లా అధ్యక్షుడు నాగరాజు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. వడ్డేపల్లి మండల పరిధిలోని తనగల, కొంకల, రామాపురం, శాంతినగర్ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులను ఆయన గురువారం కలిశారు. ఈ సందర్భంగా పోస్టర్‌లను విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఈశ్వరయ్య, రాజేష్, పరమేష్, దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



ఉండవెల్లి: మండలంలోని తక్కశిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయుడు రాములు పాలాభిషేకం చేశారు. జిల్లాకు మెడికల్ కాలేజీ, నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేస్తామని ప్రకటన చేయడంతో పాలాభిషేకం నిర్వహించారు.

గట్టు: గద్వాల జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు చేయడంపై బీఆర్‌ఎస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. గురువారం మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో పటాకులు కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. రామునాయుడు, గాజుల సంతోష్, పాల్గొన్నారు.

శాంతినగర్: నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు కల్పిస్తున్న సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామని కొంకల విద్యార్థులు పేర్కొన్నారు. మంత్రి హరీష్‌రావుకు, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

అయిజ: జోగుళాంబ గద్వాల జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు కావడంతో నడిగడ్డ ప్రజల చిరకాల కల నెరవేరిందని బీఆర్‌ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ పల్లయ్య అన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ఆదిశిలా క్షేత్రంలో ప్రత్యేక పూజలు

మల్దకల్: ఆదిశిలా క్షేత్రంలోని స్వయంభూ శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం గద్వాల సీఐ శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, అర్చకులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు స్వామి వారికి అభిషేకాలు నిర్వహించి సీఐకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, ఆలయ విశిష్టతలను సీఐకు వివరించారు. అనంతరం స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించి మెమెంటోతో సన్మానించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ ఆర్ శేఖర్, ఏఎస్‌ఐ ఈశ్వరయ్య, ఆలయ అర్చకులు మధుసూదనాచారి, రవిచారి, చంద్రశేఖర్‌రావు, చంద్రశేఖర్‌రెడ్డి ఉన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం

మల్దకల్: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఇన్‌చార్జ్ ఎంఈఓ కొండారెడ్డి వంట ఏజెన్సీ మహిళలకు సూచించారు. గురువారం స్థానిక ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ ఎదుట బైండోవర్

మల్దకల్: మండలంలోని పెద్దపల్లి, మద్దెలబండ, దాసర్‌పల్లి గ్రామాలకు చెందిన నలుగురు నిందితులు అక్రమ మద్యం విక్రయిస్తు ఇటీవల ఎక్సైజ్ అధికారులకు పట్టుబడ్డారు. అక్రమ మద్యం విక్రయదారులను గురువారం ఎక్సైజ్ పోలీస్ చందర్ తహసీల్దార్ హరికృష్ణ ఎదుట బైండోవర్ చేశారు.

ఉపాధి ఉద్యోగులకు పే స్కేల్ వర్తింపజేయాలి

గట్టు: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఉద్యోగులకు పే స్కేల్‌ను వర్తింపజేయాలని ఉపాధి కూలీలు డిమాండ్ చేశారు. గురువారం లింగాపురం సర్పంచ్ సూర్యగౌడ్ ఆధ్వర్యంలో ఉపాధి కూలీలు ఉపాధి ఉద్యోగులకు పే స్కేల్ వర్తింప చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతనం సీఎం కేసీఆర్‌కు ఉపాధి కూలీలు లేఖ రాశారు. 200 మంది కూలీలు సంతకాలు చేసిన లేఖను పోస్ట్ చేశారు. కార్యక్రమంలో ఉపాధి ఉద్యోగుల జిల్లా సంఘం అధ్యక్షుడు ప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్ రంగప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ సుందర్‌రాజు, కూలీలు, రైతులు పాల్గొన్నారు.

ఎస్‌ఐగా నందీకర్

గట్టు: మండల ఎస్‌ఐగా నందీకర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కేంద్రం స్పెషల్ బ్రాంచ్‌లో పని చేస్తున్న నందీకర్‌ను మండల కేంద్రానికి బదిలీ చేశారు. ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న ఎస్‌ఐ పవన్‌కుమార్‌ను స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ అయ్యారు.

టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

మానవపాడు: మండలంలోని మద్దూరు, కొర్విపాడు గ్రామాల్లో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ ఆధ్వర్యంలో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ప్రతి పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయుల సమస్యలు తెలుసుకున్నామన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్, జిల్లా కార్యదర్శి మద్దిలేటి, మండల కార్యదర్శి జయప్రకాశ్, వెంకటస్వామి, ఉపాధ్యాయులు శ్రీను, విజయభాస్కర్ పాలొన్నారు.

విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

ధరూరు: విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందిన ఘటన మండలంలోని సోంపురంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నాగన్నకు మూడు పాడి గేదెలు ఉన్నాయి. రోజు లాగే పొలం వద్ద మేతకు తీసుకెళ్లి తిరిగి సాయంత్రం గేదెలను ఇంటికి తీసుకొచ్చాడు. ఇంటి సమీపంలో ఉన్న సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ వైర్‌కు ప్రమాదవశాత్తు గేదె తగిలి అక్కడిక్కడే మతి చెందింది. మృతి చెందిన గేదె విలువ రూ.90 వేలు ఉంటుందని బాధితుడు తెలిపారు.

ఆలయ నిర్మాణానికి 50 వేల విరాళం



విరాళం అందజేస్తున్న జెడ్పీటీసీ

గట్టు: మండలంలోని చాగదోనలో నూతనంగా నిర్మించే బసవన్న గుడి నిర్మాణానికి గురువారం జెడ్పీటీసీ బాసు శ్యామల, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు బల్గెర హనుమంతునాయుడు రూ.50 వేల విరాళాన్ని అందజేశారు. మండల కేంద్రంలో గ్రామస్తులు వారిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. దీంతో వారు స్పందించి విరాళం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు గురుగు వీరేష్, భీమన్న, సుంకన్న, నాగన్న, మునిస్వామి, కర్రెన్న, కరుణాకర్, వెంకటేష్, బాసు గోపాల్, రాజు, వెంకటేష్, రాజాగోపాల్, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి



పెద్దపల్లిలో నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

మల్దకల్: మండలంలోని పెద్దపల్లిలో జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతిని బీజేపీ నాయకులు రాజశేఖర్‌రెడ్డి, రాముడులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో మురళీధర్‌రెడ్డి, దామ నాగరాజు, గోవిందు, గోపాల్, లవన్న, వెంకటేష్, కిషోర్, పరుశరాముడు, తిరుపతి, రాముడు పాల్గొన్నారు.

అయిజ: పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో గురువారం శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదన్న మాట్లాడారు. జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ స్వాతంత్ర్య సమర యోధుడిగా, మహోన్నత విద్యావేత్తగా, గొప్ప రాజనీతిజ్ఞుడుగా పేరు ప్రఖ్యాతులుగాంచారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు భీమసేనరావు, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు వెంకటేష్, జిల్లా చేనేత కో–కన్వీనర్ శివన్న, పట్టణ ప్రధాన కార్యదర్శులు భగత్‌రెడ్డి, ప్రదీప్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్‌గౌడ్ పాల్గొన్నారు.

బాబూ జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి



శాంతినగర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు



ఇటిక్యాల మండలం కొండేరులో..

శాంతినగర్: స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ 37వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. గురువారం కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య పోరాటంలో దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అయిజ: వివిధ పార్టీల, సంఘాల నాయకులు వారి కార్యాలయాల్లో గురువారం పట్టణంలో జగ్జీవన్‌రామ్ 37వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలోని కొండేరులో బీఆర్‌ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ మందా శ్రీనాథ్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఢిల్లీ అధికార ప్రతినిధి డాక్టర్ మందా జగన్నాథం హాజరై బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ సభ్యుడు హనుమంత్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రంగారెడ్డి, సర్పంచ్ ఈరన్న, ఎంపీటీసీ వీరన్న, రాందేవ్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాసులు, రవీందర్‌రెడ్డి ఉన్నారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం



మద్దూరులో ప్రచారం చేస్తున్న రాజగోపాల్

మానవపాడు: కేంద్ర ప్రభుత్వం చేసిన పలు అభివృద్ధి పనులపై గడప గడపకు ప్రచారం చేస్తున్నామని బీజేజీ జిల్లా అధికార ప్రతినిధి రాజగోపాల్ తెలిపారు. గురువారం మండలంలోని మద్దూరు గ్రామంలో కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మురళీకృష్ణ, గడ్డం మద్దిలేటి, చిన్న మద్దిలేటి, అశోక్, పరుశరాముడు, మల్లేష్, శివాజీ, రవి, సూర్యప్రకాశ్ మహేష్ పాల్గొన్నారు.

శాంతినగర్: మండల పరిధిలోని కోయిల్‌దిన్నెలో వడ్డేపల్లి మండల అధ్యక్షుడు నరసింహులు ఆధ్వర్యంలో గురువారం బీజేపీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గద్వాల: హనుమకొండలో ఈ నెల 8న జరిగే ప్రధాన మంత్రి నరేంద్రమోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

బాధితులకు సత్వర న్యాయం



మల్దకల్: బాధితులకు సత్వర న్యాయం చేస్తామని గద్వాల సీఐ శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ కేసుల విషయంలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. గ్రామాల్లో పేకాట, కోడిపందేలు వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రాత్రి వేళల్లో గస్తీ పెంచాలన్నారు. అంతకుముందు పోలీస్‌స్టేషన్ పరిసరాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్‌ఐ శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారికి ఆషాఢ బోనం

జోగుళాంబ శక్తిపీఠం: ఆషాఢ మాసం అలంపూర్ జోగుళాంబ అమ్మవారికి హైదరాబాద్‌కు చెందిన కొంతమంది భక్తులు గురువారం బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా పోతురాజుల వేషాధారణ ఆకట్టుకుంది. అనంతరం అమ్మవారికి బోనం సమర్పించారు. ఆషాడమాసం ఆఖరి శుక్రవారం అమ్మవారిని శాకాంబరిగా అలంకరించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలోని కొండేరు గ్రామానికి చెందిన నాయకి సవారి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఢిల్లీ అధికార ప్రతినిధి డాక్టర్ మందా జగన్నాథం గురువారం కొండేరు గ్రామానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట ప్రజా ప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.